


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 293 | 20 మార్చి 2025 | వెల -1 | పేజీలు -8

## బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగింది: సీఎం చంద్రబాబు

ఏపీ అభివృద్ధిలో గేట్స్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తుందన్న చంద్రబాబు



2

### ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం....

# చంద్రబాబును ప్రశంసించిన బిల్ గేట్స్

ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన

నేడు బిల్ గేట్స్ తో కీలక సమావేశం

కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ

ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు

ఢిల్లీ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

2



## సునీతా విలియమ్స్‌కు ఏపీ అసెంబ్లీ అభినందనలు

సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భూమికి చేరుకున్న సునీత, బుచ్ విల్మోర్

ఇద్దరు వ్యోమగాములకు అభినందనలు తెలిపిన ఏపీ అసెంబ్లీ

వ్యోమగాముల జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమన్న స్పీకర్

2




## రూ. 3 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్

శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క

సభలో ఉప ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం

రాష్ట్ర సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని వ్యాఖ్య



తెలంగాణ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు.

2

## అంతర్జాతీయ స్టేడియంకు వైయస్ఆర్ పేరు ఎలా తొలగిస్తారు?

కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

# నేడు స్టేడియం వద్ద నిరసనలు..!

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

విశాఖపట్నం: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేరును చూసి కూటమి సర్కార్ కలవరపడుతోందని వైయస్ఆర్‌సీపీ విశాఖజిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైయస్ఆర్ పేరు లేకుండా చేయాలనే దుర్మార్గమైన ఆలోచనతో కూటమి

2



## సునీతా విలియమ్స్... మీరు పట్టుదల అంటే ఏంటో చూపించారు: ప్రధాని మోదీ

సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమిపైకి సునీత, బుచ్ విల్మోర్

వ్యోమగాములను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ ట్వీట్

వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తి అని కొనియాడిన ప్రధాని



2

# సునీతా విలియమ్స్...

## అంతరిక్షమే ఇల్లు, ధైర్యమే ఊపిరి!

9 నెలలుగా అంతరిక్షంలోనే ఉన్న సునీతా విలియమ్స్

ఇన్నాళ్లకు భూమికి తిరిగి రాక

సునీత గురించి తామేమీ ఆందోళన చెందలేదన్న కుటుంబ సభ్యులు

ఆమెకు ఏది ఇష్టమైతే తమకు కూడా అదే ఇష్టమని వెల్లడి

ఢిల్లీ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అనూహ్య రీతిలో అంతరిక్ష కేంద్రంలో 9 నెలల పాటు చిక్కుకుపోయి, ఇన్నాళ్లకు భూమ్మీదకు అడుగుపెట్టిన అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ పేరు ఎక్కడ చూసినా మార్మోగిపోతోంది. ఎంతో గుండె నిబ్బరంతో ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో

2



## విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో వైయస్ఆర్ పేరు తొలగింపు!

## సర్కారు చర్యలతో క్రికెట్, వైయస్ఆర్ అభిమానుల ఫైర్

విశాఖ : ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

నగరంలోని పీఎంపాలెం వద్దనున్న డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఏసీఏ%-%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మాజీ సీఎం వైయస్ఆర్ పేరును పాలకవర్గం తొలగించింది. వైయస్ఆర్ రాష్ట్రానికి అందించిన సేవలకు గుర్తుగా 2009 సెప్టెంబరు 14న అప్పటి ఏసీఏ అధ్యక్షుడు గోకరాజు గంగరాజు ఆధ్వర్యంలో ఏసీఏ%-%వీడీసీఏ స్టేడియాన్ని వైయస్ఆర్ ఏసీఏ%-%ువీడీసీఏ స్టేడియంగా పేరు మార్చారు. అప్పుడు అన్ని వర్గాల నుంచి మద్దతు లభించింది. తాజాగా..

2



# చంద్రబాబును ప్రశంసించిన బిల్ గేట్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరిష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది. వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు. కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు. డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వామ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# నేడు స్టేడియం వద్ద నిరసనలు..!

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వరుసగా వైయస్ఆర్ పేరు ఎక్కడ ఉంటే, అక్కడ దానిని తొలగిస్తున్నారని, ప్రజల గుండెల్లో ఉన్న మహానేత పేరును చెరిపేయగలరా అని ప్రశ్నించారు.

ఇంకా ఆయన ఏమన్నారంటే...

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలి, వైయస్ఆర్ అనే బ్రాండ్ కనిపించకుండా చేయాలన్న కుతంత్రమే కనిపిస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేయగానే నాగార్జున యూనివర్సిటీలో ఉన్న వైయస్ఆర్ విగ్రహాన్ని నేలమట్టం చేశారు. బాపట్ల జిల్లా వేమూరులో వైయస్ఆర్ విగ్రహానికి నిప్పంటించారు. చివరికి అత్యంత ప్రతిష్టాత్మకమైన పీఎంపాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకి ఉన్న వైయస్ఆర్ పేరును తొలగించారు. విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి వైయస్ఆర్ పేరును తీసేశారు. వైయస్ జగన్ సీఎంగా ఉండగా సీతకొండను అభివృద్ధి చేసి వైయస్ఆర్ వ్యూ పాయింట్ పెడితే అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత దుర్మార్గంగా దాన్ని కూడా తొలగించారు. వైయస్ఆర్ జిల్లా పేరును మార్చారు. రైతుల పక్షపాతిగా గుర్తింపు పొందిన వైయస్ఆర్ పేరును రైతు భరోసా కేంద్రాలకు పెడితే, వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. చివరికి విజయవాడ సమీపంలోని తాడిగడప మున్సిపాలిటీకి వున్న వైయస్ఆర్ పేరును కూడా తీసేశారు.

ప్రజల్లో చిరస్మరణీయుడు వైయస్ఆర్

వైయస్ జగన్ సీఎంగా ఉండగా విజయవాడ నడిబొడ్డున 150 అడుగుల అంబేద్కర్ విగ్రహం, మ్యూజియం నిర్మిస్తే దానిపైనా వైయస్ జగన్ పేరును తీసేశారు. అయితే కూటమి నాయకులు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. గోడల మీద వైయస్ఆర్ పేరును తొలగించగలరేమో కానీ, ప్రజల హృదయాల్లో ఆయనకున్న స్థానాన్ని తొలగించలేరు. ఆయన చేసిన మంచిని ప్రజల మనస్సుల నుంచి చెరిపేయలేరు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన దివంగత వైయస్ఆర్ లక్షల మంది పేదలకు వెన్నుదన్నుగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించారు. వైయస్ఆర్ పేరు కనపడితేనే ఓర్చుకోలేకపోతున్న చంద్రబాబు, గతంలో మూడుసార్లు సీఎంగా పనిచేసి కూడా కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టలేకపోయాడు. వైయస్ జగన్ సీఎం అయ్యాకనే ఆ పనిచేసి ఎన్టీఆర్‌కు సమున్నత గౌరవం కల్పించారు. ప్రభుత్వం ఇలాగే ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు.

స్టేడియంకు వైయస్ఆర్ పేరు తొలగించడంపై నిరసన

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న విశాఖ వీడీసీఏ క్రికెట్ స్టేడియానికి వైయస్ఆర్ పేరును ప్రభుత్వం పెట్టలేదు. వైయస్ఆర్ మరణం అనంతరం ఆనాడు స్టేడియం చైర్మన్ గా ఉన్న గోకరాజు గంగరాజు నేతృత్వంలో కమిటీ నిర్ణయం తీసుకున్నారు. అక్కడే దివంగత వైయస్ఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ స్టేడియంకు ఉన్న వైయస్ఆర్ పేరును తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిని వ్యతిరేకిస్తూ విశాఖ జిల్లా వైయస్ఆర్ సీపీ శ్రేణులతో ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు స్టేడియం వద్ద ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం, అనంతరం నిరసన కార్యక్రమం చేపడుతున్నాం. కుట్రపూరితంగా వైయస్ఆర్ పేరు తొలగింపుపై కూటమి ప్రభుత్వం, ఏసీఏ సమాధానం చెప్పాలి. త్వరలో ఇదే స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు కూడా జరుగుతాయన్న విషయాన్ని గుర్తెరిగి ఇప్పటికైనా పేరు మార్పుపై ప్రభుత్వం, ఏసీఏ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని వైయస్ఆర్ పేరును కొనసాగించాలి.

# సునీతా విలియమ్స్...

## అంతరిక్షమే ఇల్లు, ధైర్యమే ఊపిరి!

గడిపిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అనడంలో సందేహం లేదు.

ఐఎస్ఎస్ నుంచి గతేడాదే తిరిగి రావాల్సి ఉన్నా, వ్యోమనౌకలో సాంకేతిక లోపంతో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ రోదసిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తాజాగా క్రూ-10 రాకతో వారు ఐఎస్ఎస్ నుంచి వీడ్కోలు తీసుకుని భూమి పైకి చేరుకున్నారు. కాగా సునీత గురించి ఆమె కుటుంబ సభ్యులు ఏమంటున్నారో ఓసారి చూద్దాం. సునీతా విలియమ్స్‌కు అంతరిక్ష కేంద్రమే ఒక ఇల్లు వంటిదని, ధైర్యమే ఆమెకు ఊపిరి అని చెబుతున్నారు. ఆమె తమకు ఇన్నాళ్ల పాటు దూరంగా ఉన్నప్పటికీ, తనకు ఇష్టమైన పని చేస్తుండడంతో తామేమీ ఆందోళన చెందడంలేదని అంటున్నారు. ఆమెకు ఏది ఇష్టమైతే తమకు కూడా అదే ఇష్టమని స్పష్టం చేశారు. సునీత తండ్రి దీపక్ పాండ్యా, తల్లి ఉర్సులిన్ బోనీ పాండ్యా. వీరికి ముగ్గురు సంతానం కాగా, సునీత చిన్నది. ఆమెకు జె. థామస్ అనే అన్నయ్య, దీనా ఆనంద్ అనే అక్క ఉన్నారు. అమెరికాలో జన్మించిన సునీత అక్కడే చదువుకుంది. ఆ తరువాత ఆమె తండ్రి దీపక్ పాండ్యా ప్రోత్సాహంతో అమెరికన్ నేవీలో చేరారు. నేవీలో పనిచేస్తున్న సమయంలోనే మైఖేల్ జె. విలియమ్స్‌తో ఆమెకు పరిచయం ఏర్పడి అది స్నేహంగా మారింది. వీరిద్దరూ వివాహం చేసుకుని 20 ఏళ్లుగా కలిసి జీవిస్తున్నారు. టెక్సాస్‌లోని హ్యూస్టన్ శివారులో వారు నివాసం ఉంటున్నారు. పిల్లలు లేని ఈ జంట ఒక అమ్మాయిని దత్తత తీసుకోవాలని అనుకుంటున్నారు. సునీతకు గార్బీ అనే పెంపుడు కుక్క అంటే చాలా ఇష్టం. ఆమె తరచుగా గార్బీతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటారు. 2006లో మొదటిసారిగా ఆమె తనతో పాటు భగవద్గీతను అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లారు. 2012లో ఓం చిహ్నం తీసుకెళ్లినట్టు చెప్పిన ఆమె, గణేశ్ విగ్రహాన్ని కూడా ఎప్పుడూ తనతో ఉంచుకుంటారట. సునీత మత విశ్వాసాలకు భర్త విలియమ్స్ మద్దతు ఇస్తారు. సునీత తల్లి బోనీ పాండ్యా మాట్లాడుతూ, సునీత ఎక్కువ కాలం అంతరిక్షంలో ఉండటం గురించి తమకు ఎలాంటి ఆందోళన లేదని చెప్పారు. ఆమె తన విధి నిర్వహణలో భాగంగా కష్టపడి పనిచేస్తుందని అన్నారు. కూతురు తమ నుంచి చాలా కాలం దూరంగా ఉండటం మొదట్లో కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు అలవాటైందని ఆమె తెలిపారు. సునీత తనకిష్టమైన పని చేస్తుంటే తాను బాధపడాల్సిన అవసరం లేదని, ఆమె తన ప్రయత్నాల్లో సంతోషంగా ఉందని బోనీ పాండ్యా అన్నారు. సునీతకు ప్రత్యేకించి ఎటువంటి సలహాలు ఇవ్వనని, ఎందుకంటే ఆమెకు ఏం చేయాలో బాగా తెలుసని ఆమె చెప్పారు.

# విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో వైయస్ఆర్ పేరు తొలగింపు!

టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రధానంగా విశాఖలో వైయస్ఆర్ గుర్తులు తుడిచేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా విశాఖ బీచ్ తదితరచోట్ల వైయస్ఆర్ వ్యూ పాయింట్లు ధ్వంసం చేశారు. అలాగే, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో పలుచోట్ల ఉన్న వైయస్ఆర్ పేరును మరమ్మతుల పేరిట తొలగించేస్తున్నారు. ఈ చర్యపట్ల క్రికెట్ అభిమానులతోపాటు వైయస్ఆర్ అభిమానులు మయిడిపడుతున్నారు. ప్రభుత్వం మార్కు తన పాలనలో చూపించాలిగానీ ఇలాంటి విధ్వంసకర విషయాల్లో కాదని ఆక్షేపిస్తున్నారు.

# సునీతా విలియమ్స్‌కు ఏపీ అసెంబ్లీ అభినందనలు

అమరావతి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, పరిశోధనలపై ప్రశంసలు తొమ్మిది నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమ్మీదకు చేరుకున్న భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లకు ఏపీ అసెంబ్లీ అభినందనలు తెలిపింది. ఇద్దరు వ్యోమగాములు పుడమికి సురక్షితంగా చేరుకోవడం ఆనందాయకమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. వ్యోమగాముల జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ఆమె పరిశోధనలు ప్రశంసనీయమన్నారు. కాగా, తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీతతో పాటు మరో ముగ్గురితో భూమికి బయల్దేరిన స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు ఫ్లోరిడా సముద్ర తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే.

# బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగింది: సీఎం చంద్రబాబు

ఢిల్లీ**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీ పర్యటనలో భాగంగా టెక్ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశం గురించి చంద్రబాబు ట్వీట్ చేశారు. బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగిందని వెల్లడించారు. ఏపీ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఏ విధంగా భాగస్వామ్యం కావొచ్చనే అంశంపై ఫలప్రదమైన చర్చ జరిగిందని తెలిపారు.

ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఉద్యోగ ఉపాధి కల్పన తదితర కీలక రంగాల్లో సేవలను మెరుగుపర్చడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగానికి ఉన్న అవకాశాలను చర్చించామని చంద్రబాబు వివరించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 విజన్ ను సాకారం చేసేందుకు ఏపీ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని... ఈ లక్ష్యాన్ని సాధించడంలో, ఏపీ ప్రజల సాధికారతను పెంచడంలో గేట్స్ ఫౌండేషన్ తో భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురోగతి కోసం తమ సమయం, ఆలోచనలు, మద్దతు ఇస్తున్నందుకు బిల్ గేట్స్ కు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

# రూ. 3 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్

రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు.

# సునీతా విలియమ్స్... మీరు పట్టుదల అంటే ఏంటో చూపించారు: ప్రధాని మోదీ

ఢిల్లీ **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపైకి తిరిగొచ్చిన సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. పట్టుదల అంటే ఏంటో చూపించారని, ఎంతో మందికి స్ఫూర్తి అంటూ వ్యోమగాములను కొనియాడుతూ ప్రధాని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "తిరిగి స్వాగతం క్రూ9. మిమ్మల్ని భూమి చాలా మిస్ అయింది. సునీతా విలియమ్స్, క్రూ9 వ్యోమగాములు మరోసారి పట్టుదల అంటే ఏమిటో మనకు చూపించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది. అంతరిక్ష అన్వేషణ అంటే మానవ సామర్థ్యాన్ని మించి సరిహద్దుల్ని దాటుకుని వెళ్లడం, కలల్ని నిజం చేసుకునే ధైర్యాన్ని కలిగి ఉండటం. సునీత ఒక ఐకాన్. తన కెరీర్ అంతటా స్ఫూర్తిని ప్రదర్శించారు. వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరినీ చూసి మేము చాలా గర్వపడుతున్నాం. కచ్చితత్వం, అభిరుచి, సాంకేతికత, పట్టుదల కలిస్తే ఏం జరుగుతుందో వారు చూపించారు"అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# సునీతా, బారీ విల్మోర్‌లకు వైయస్ జగన్ అభినందనలు

తాడేపల్లి: **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

తొమ్మిది నెలలు అంతరిక్షంలో గడిపిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమిపైకి క్షేమంగా తిరిగి రావడం పట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. %-%సునీతా విలియమ్స్ , బుచ్ విల్మోర్ సురక్షితంగా తిరిగి వచ్చినందుకు అభినందనలు. మీ సంకల్ప శక్తి, అంకితభావం చూసి ప్రపంచం గర్వపడుతుంది' అని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు.

# పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

## విభేదాలకు,పంతాలకు దూరంగా ఉండాలి
## పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి
## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



నాతవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర పిలుపునిచ్చారు.నాతవరంలో మంగళవారం సాయంత్రం పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ అధ్యక్షతన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతీ జనసైనికులు పని చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారం అందరు నడుచుకోవాలని చెప్పారు. విభేదాలకు,పంతాలకు దూరంగా ఉండాలన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రగడ కృష్ణబాబు, గొంప కృష్ణకుమార్,బైన మురళీ,గుడివాడ అసన్ కుమార్,వ్రరే నరసింహం, మంగళా భాస్కరరావు,పొన్నం పోతురాజు,ఈరుడు బద్రి, చినరాజు,జిల్లా అశోక్ తదితర జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# నూకాలమ్మ ఆలయ భూములు వేలంపాట వాయిదా

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




మాడుగుల గ్రామంలో వెలసి ఉన్న నూకాలమ్మ వారి ఆలయ భూములు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కౌలు వేలంపాట వాయిదా పడింది.ఎక్కువ మంది రైతులు వేలం పాటకు హాజరు కాకపోవడంతో ఈ నెల 28న మధ్యాహ్నం రెండు గంటలకు మరల వేలంపాట నిర్వహిస్తామని ఎండోమెంట్ అధికారి ఎస్వివి. సత్యనారాయణ తెలిపారు. బుధవారం సచివాలయం 2లో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏడు సంవత్సరాలుగా నలుగురు రైతులు పి.వెంకటరమణ, పి.అప్పలనాయుడు, పి. లక్ష్మీ, బొడ్డేటి అప్పలనాయుడు కట్టవలసిన కౌలు నగదు శిస్తు మొత్తం రూ.2లక్షల 96 వేల 600 రూపాయలు రావాల్సి ఉందని తెలిపారు. మొత్తం భూమి ఆరు ఎకరాల 65 సెంట్లనీ 28వ తారీఖున వేలం వేయడం జరుగుతుందని వేలంపాటకు రైతులు తప్పకుండా రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆయనతోపాటు బలిఘట్టం దేవస్థానం ఈవో దివ్యతేజ ఉన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు వడ్డాది రంజిత్ వర్మ, లెక్కల కాశిబాబు, ఢిల్లీ నానాజీ, మరువాడ ఈశ్వరరావు, గండి గోవింద్, జొన్నపల్లి రమేష్, పి.రాము, బి. మోదినాయుడు, జి.గణేష్, వి.ప్రకాష్, చిన్ని అచ్చిబాబు, డి.సూరిబాబు, బి. నాయుడు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గణేష్ గౌరవం,పద్ధతుల గురించి మాట్లాడడం విడ్డూరం.

## అభివృద్ధికి సహకరించాలి తప్ప నీచ రాజకీయాలు తగవు
## నర్సీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గౌరవం, పద్ధతుల గురించి మాట్లాడటం చాలా ఆశ్చర్యకరంగా ఉందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్,బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు.బుధవారం ఆయన నర్సీపట్నంలో మీడియాతో మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల పాలనలో తాను జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడ నెలకొన్న సమస్యలపై మాట్లాడితే మాజీ ఎమ్మెల్యే గణేష్ అక్కడ ఉన్న చిల్లర వ్యక్తులచే తనను దూషించారని చెప్పారు. తనను తిట్టిన వారి వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టి సునకానందం పొందారని విమర్శించారు.నూకాలమ్మ గుడికి రూ. 10 లక్షలు సిఎంఆర్ అధినేత ఇస్తే డబ్బులు ఏమయ్యాయని అడిగితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. నూకాలమ్మ, మరిడమ్మ పండుగలు నిర్వహించినప్పుడు స్టేజీ ప్రోగ్రాం లేకుండా చేశారన్నారు. ఒక ఐపీఎస్ ఆఫీసర్ ను స్టేజీ ఎక్కించి ప్రోగ్రాం కు అంతరాయం కలిగించారన్నారు.ఇటువంటి అరాచకాలతోనే ప్రజలు బాపిరాజు కొత్తపల్లిలో కూర్చోబెట్టారన్నారు. సీఎంఆర్ అధినేత శ్మశానాన్ని ఎంతో అభివృద్ధి చెందారన్నారు. స్పీకర్ అయిన తనకేంటి అని మాజీ ఎమ్మెల్యే విమర్శిస్తున్నారని,నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలకే కాకుండా ఆంధ్రప్రదేశ్లోని 175 మందికి ఎమ్మెల్యేలకు అయ్యన్నపాత్రుడు స్పీకర్ అని అన్నారు.మీ ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లపై పడిన గుంతలను పూడ్చలేని దుస్థితి మీది అని విమర్శించారు. నియోజకవర్గంలో కూటమి హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నర్సీపట్నం నియోజకవర్గానికి నెంబర్ 1 మోడల్ నియోజకవర్గంగా చేయడమే తమ లక్ష్యమన్నారు. అభివృద్ధికి సహకరించాలని నీచ రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు. మీ హయాంలో 10లక్షల రూపాయలు కూడా తీసుకురాలేని పరిస్థితి ఉందన్నారు. క్వారీల గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే గణేష్ లేదని, మాకవరపాలెం మండలం జీ.వెంకటాపురం ఓ క్వారీ యాజమాన్యం ముడుపులు ఇవ్వకపోతే ఈ క్వారీని మూసివేయించలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని సూర్యచంద్ర హితవు పలికారు.

# మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి...

## గిరిజనలు,సిపిఎం నాయకులు నిరసన...

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




మండలంలో జాలంపల్లి పంచాయతీలో శివారు సిరిపురం గిరిజన గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాడుగుల మండల కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి. వ్యవసాయ కార్మిక సంఘం కే. భవాని మాట్లాడుతూ సిరిపురం గిరిజన గ్రామానికి మంచి నీటి కష్టాలు తప్పడం లేదని ఇది వరకు ఇంటింటికోలాయి మంజూరు చేశారని గ్రామంలో రిగ్గుతో రంధ్రం కోయగా నీరు పడిందని కొళాయిలు ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా వాటర్ ట్యాంక్ కట్టించి నీరు అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారని ఇప్పటివరకు ఇంటింటి కొళాయిలు మా గ్రామానికి ఏర్పాటు చేయలేదని మంచి నీరు మోటార్ కూడా వేయలేదని ఇంటింటి కొలాయి లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు.ఇప్పటి కైనా ప్రభుత్వ అధికారులు స్పందించి సిరిపురం గ్రామానికి మంచినీరు అందించే విధంగా చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెదల రాద. కోర్రా.బీమేసులమ్మ. చెదల కృష్ణ. సిత్రాల సన్యసిరావు. కిల్లో కాంతమ్మ. కిల్లోసత్తిబాబు.కోర్రాసుందర్రావు తదితరులు పాల్గొన్నారు


# చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

జిల్లాలోని చిత్తడి నేలలను పరిరక్షించుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 'చిత్తడి భూముల పరిరక్షణ, నిర్వాహణ' అనే అంశంపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పేస్ అప్లికేషన సెంటర్ (ఎస్ఏసీ) నివేదిక ప్రకారం జిల్లాలో 951 చోట్ల చిత్తడి నేలలున్నాయన్నారు. వాటిలో సహజంగా ఏర్పడిన జలాశయలు ఎన్ని ఉన్నాయి మరియు మండలాల వారీగా చిత్తడి నేలల డేటా ను సేకరికంచి నివేదిక ను ఇవ్వాలని డి ఎఫ్ ఓ ను ఆదేశించారు, చిత్తడి నేలలను పరిరక్షించాల్సిన బాధ్యత ఆయాశాఖల అధికారులపై ఉందన్నారు. ఇందుకోసం మండలస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కమిటీ సభ్యులు గా తహసీల్దార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, ఈ ఓ పి ఆర్డి ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు ఈ సమావేశంలో అనకాపల్లి, నర్సీపట్నం ఆర్ డి ఓ లు షేక్ అయిషా, వి.రమణ, జిల్లా అటవీశాఖ అధికారి ఎం సామ్యూల్, జిల్లా ఉప అటవీ శాఖ అధికారి ఎ సునీల్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా సర్వే సహాయ సంచాలకులు ఎస్ రాజా గోపాల్, అనకాపల్లి ట్రాఫిక్ డీఎస్పీ వి మోహన్ రావు, జిల్లా మత్సశాఖ అధికారి ప్రసాద్, అనకాపల్లి, యలమంచలి, నర్సీపట్నం మున్సిపాల్ కమీషనర్లు, ఫారెస్ట్ రేంజర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు .





# మార్చి 26 న నాతవరం మండల సర్వసభ్య సమావేశం -ఎంపీడీ కే.ఉషశ్రీ

నాతవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



ఈనెల 26వ తేదీన నాతవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి కే. ఉషశ్రీ తెలియజేశారు. బుధవారం మీడియాకు ఇచ్చిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన నాతవరంలో గల మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులైన సర్పంచులు,ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులంతా పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఉషశ్రీ తెలియజేశారు.

# నిబంధనలు పాటించని క్వారీ వాహనాలు సీజ్

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

నిబంధనలు పాటించని రాయిని రవాణాచేసే క్వారీ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అధికారులు, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ లతో రోడ్డు ప్రమాదాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్వారీ లారీలు మూలంగా దారుణమైన ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, అధిక లోడుతో వెల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ఢీకొనడం మూలంగా రైల్లు రాకపోకలకు అంతరాయం కలిగిందని, ఇకముందు ఇటువంటివి జరిగితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తీవ్ర హెచ్చరిక చేసారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు కారణమవుతున్న క్వారీ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. నిబంధనలు ప్రకారం నడుచుకొనపోతే జిల్లాలో క్వారీ వాహనాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్లు ప్రజల సౌకర్యార్థం వేయడం జరిగిందని, భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా తిరిగి ప్రజల ప్రాణాలు, ఆస్తులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భారీ వాహనాలు నిబంధనలు మేరకు మాత్రమే సరుకులు తీసుకువెళ్లాలని, అధిక లోడు, మితిమీరిన వేగం అనుమతించబడవని తెలిపారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రవే నియమించుకోవాలని, వారు కూడా నిబంధనలు పాటించేలా నియంత్రించాలన్నారు. వాహనాలు అరవై కిలోమీటర్లకు మించి వేగంతో వెళ్లకూడదని, క్వారీలు ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే పనిచేయాలన్నారు. పట్టణం లోనికి, ఇతర మార్గాలలోనికి ప్రవేశించకుండా వారికి





నిర్దేశించిన మార్గంలో మాత్రమే రవాణా చేయాలని తెలిపారు. రాంబిల్లి నావల్ బేస్, జాతీయ రహదారుల అధికారులు వారికి అవసరమైన మెటీరియల్ తీసుకొని అధికలోడుతో వచ్చే వాహనాలను నియంత్రించాలని, వారు కూడా వాహనాల రవాణాపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనుమతి లేని మైనింగుపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని గనులశాఖ అధికారులను, అక్రమ మైనింగు సమాచారం అందించని క్షేత్ర స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అధికలోడు, అధికవేగం, రాంగ్ రూట్ లో ప్రయాణించే వాహనాలను పై చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ, రవాణాశాఖ అధికారులకు తెలిపారు. తీసుకున్న చర్యలపై వారం రోజులలో నివేదిక సమర్పించాలన్నారు. క్వారీల నుండి భారీ వాహనాల రవాణాకు ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మార్గం పనులు త్వరగా మొదలు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, డిఎస్పి వి.మోహనరావు, జిల్లా రవాణా అధికారి మనోహర్, పంచాయతీ రాజ్ ఇఇ కె.వి. నాయుడు, మైన్స్ అండ్ జియోలజీ సహాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, రెవిన్యూ, విజిలెన్స్, పోలీసు, రవాణాశాఖ సిబ్బంది, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కొడాలి నానిపై తప్పుడు రాతలు



**మట్టి మెరక పనుల్లో రూ.కోట్ల అవినీతి అంటూ అబద్ధపు ఆరోపణలు**

**మెరక పనుల్లో ప్రభుత్వం చెల్లించిన బిల్లులే రూ.41 కోట్లు**

**రూ.100 నుంచి రూ.200 కోట్ల అవినీతి ఎలా సాధ్యం?**

**తప్పుడు కథనాలపై గుడివాడ వైయస్ఆర్‌సీపీ నేతల ఫైర్**

తాడేపల్లి:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తెలుగుదేశం నేతల డైరెక్షన్‌లోనే మాజీ మంత్రి కొడాలి నానిపై ఎల్లో మీడియా 'ఈనాడు' దినపత్రిక తప్పుడు ఆరోపణలతో అబద్ధపు కథనాలను ప్రచురిస్తోందని గుడివాడ నియోజకవర్గ నేతలు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గుడివాడ నియోజకవర్గ నేతలు పెయ్యల ఆదాం, మట్టా జాన్‌విక్టర్, కోటపల్లి నాగు, వెంపటి సైమాన్ తదితరులు మీడియాతో మాట్లాడుతూ.. మల్లాయపాలెం జగనన్న కాలనీలో మెరక పనుల్లో వంద నుంచి రెండు వందల కోట్ల రూపాయల అవినీతికి కొడాలి నాని పాల్పడ్డారంటూ పచ్చి అబద్దాలను పత్రికలో అచ్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెరక కోసం జరిగిన పనులకు గత ప్రభుత్వం చెల్లించిందే మొత్తం రూ. 41 కోట్లు అయితే, రూ.వంద నుంచి రెండు వందల కోట్ల అవినీతి ఎలా సాధ్యపడిందో ఈనాడు వివరించాలని డిమాండ్ చేశారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో గుడివాడ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కొడాలి నాని కృషి చేశారని అన్నారు. దీనిలో భాగంగానే గుడివాడ మండలం మల్లాయపాలెంలో ఏకంగా 178 ఎకరాలను ఎకరం రూ. 52 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి, పేదలకు ఇళ్ళస్థలాలుగా ఇప్పించారని గుర్తు చేశారు. ఈ భూములను మెరక చేసేందుకు ఆనాడు ప్రభుత్వపరంగా పంచాయతీరాజ్, ఎన్ఆర్‌జీఎస్, హౌసింగ్ డీఈలు, జిల్లా కలెక్టర్ బృందం మొత్తం రూ. 47 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేసిందని తెలిపారు. ఈ మేరకు మెరక పనులు పూర్తయిన తరువాత ప్రభుత్వం చెల్లించింది రూ. 41 కోట్లు మాత్రమేనని అన్నారు. దీనిలో రూ.వందల కోట్లు అప్పటి మాజీ మంత్రి కొడాలి నాని స్వాహా చేశారని నిస్సిగ్గుగా ఈనాడు పత్రిక తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గుడివాడలో ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్, ఆటోనగర్ ఫ్లైఓవర్, పదమూడు వేల మందికి ఇళ్ళస్థలాలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కొడాలి నాని శ్రీకారం చుట్టారని అన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను ఆయన పెద్ద ఎత్తున ప్రశ్నించడంతో జీర్ణించుకోలేని తెలుగుదేశం ఈ రోజు కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కొడాలి నానిపై తప్పుడు కేసులు బనాయించి, వేధింపులకు పాల్పడేందుకు జరుగుతున్న కుట్రలో భాగంగానే ఈ రోజు ఎల్లో మీడియాలో ఇటువంటి అవాస్తవాలతో కూడిన కథనాలను ప్రచురింప చేస్తోందని మండిపడ్డారు.

# అసెంబ్లీ సాక్షిగా మహిళల నేరాలపై అబద్ధం

## ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

అమరావతి : ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలన చేపట్టాక మహిళలపై నేరాలు తగ్గాయని చట్టసభల సాక్షిగా అబద్ధాలు చెబుతున్నారని వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి.ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రభుత్వం వెల్లడించిన లెక్కలను ఖండించిన ఆమె.. ఈ అంశంపై వివరంగా మాట్లాడారు.

"మహిళల పై నేరాలు తగ్గాయని సభసాక్షిగా హోం మంత్రి అనిత అబద్ధాలు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం రోజుకి మహిళల పై 70 సంఘటనలు జరుగుతున్నాయి. ఈ పదినెలల్లో మహిళల పై నేరాలు దాడులు పెరిగాయి. అలాంటప్పుడు.. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎందుకు ప్రయత్నించడం?. లెక్కలు క్లియర్‌గా ఉంటే మరి మోసం చేయడం ఎందుకు?.. అని నిలదీశారామె. వైయస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. దిశా యాప్‌ను తెచ్చారు. దిశా యాప్ పైన ఇదే మంత్రి గతంలో చాలా వెటకారంగా మాట్లాడారు. కానీ, ఇప్పుడు అదే దిశ యాప్ ను కాపీ కొట్టి శక్తి యాప్ అని తెచ్చారు. మహిళా దినోత్సవం రోజున శక్తి యాప్ ప్రారంభించారు. కేవలం పదిరోజుల్లోనే కోటి 49 లక్షల మంది శక్తి యాప్ ను డౌన్ లోడు చేసుకోవడం విడ్డూరంగా ఉంది. కృష్ణాజిల్లాలో 14 ఏళ్ల బాలిక పై సామూహిక అత్యాచారం జరిగింది. ఇంత దారుణాలు జరిగినా ప్రభుత్వంలో చలనం లేదు. మహిళల పై నేరాలు పెరగడానికి కారణం మద్యం,గంజాయి,డ్రగ్స్. సీఎం చంద్రబాబు నివాసముంటున్న జిల్లాలోనే డ్రగ్స్ దొరికాయి. గంజాయిని కంట్రోల్



చేయడానికి ఈగల్ తెచ్చామంటున్నారు సంతోషం. కానీ, జగన్ మోహన్ రెడ్డి గతంలో సెబ్ తెచ్చారు. సెబ్ డీజీపీ కంట్రోల్‌లో ఉండేది. సెబ్‌ను తీసేసి ఈగల్ తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. మహిళల రక్షణకు తాము కట్టుబడి ఉన్నామంటున్నారు. కానీ, ప్రభుత్వం మాటలు కాకుండా చేతలతో చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. మహిళల భద్రతపై మండలిలో కూటమిని రఫ్ఫాడించిన వరుదు కళ్యాణి కేంద్రం వద్ద దిశ చట్టం పెండింగ్ లో ఉంది. కేంద్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వమే కదా. మరి ఆ చట్టానికి ఆమోద ముద్ర వేయించొచ్చు కదా అని అనితను ఉద్దేశించి కల్యాణి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మభ్యపెట్టే మాటలు మానుకోవాలని కూటమి ప్రభుత్వానికి వరుదు కల్యాణి హితవు పలికారు. ఇదే అంశంపై మాట్లాడిన ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి.. మహిళలకు ఇంటా బయటా రక్షణ లేకుండా పోయిందని అన్నారు. పోలీస్ స్టేషన్లలోనే మహిళా పోలీసుల పై దాడులు జరుగుతున్నాయన్న ఆమె.. శక్తి యాప్ కూడా దిశా యాప్ మాదిరిగానే పనిచేస్తుందా? అని అనుమానాలు వ్యక్తం చేశారు.

# నాడు-నేడు స్కూల్స్‌పై గ్రామసభల్లో చర్చిద్దామా?

**మంత్రి లోకేష్‌కు విపక్ష నేత బొత్స సత్యనారాయణ సవాల్**

**మండలిలో లోకేష్ వ్యాఖ్యలపై వైయస్ఆర్‌సీపీ అభ్యంతరం**

అమరావతి:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014-2019 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయో, 2019-2024 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దామని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మంత్రి లోకేష్‌కు సవాల్ విసిరారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమన్న మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలపై వైయస్ఆర్‌సీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మండలిలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ..12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారనడం సరికాదన్నారు. మంత్రి నారా లోకేష్ కు ఈ లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో తెలియడం లేదని ఆక్షేపించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదన్నారు. సౌకర్యాల పై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టాలని సలహా ఇచ్చారు. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటుందని, తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రోత్సహించాలన్నదే మా విధానమన్నారు. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం, ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను



అందించడం, సెంట్రల్ సిలబస్ (సిబిఎస్) ను అమలు చేసేందుకు నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ చారిత్రాత్మక నిర్ణయాఉ తీసుకున్నారని చెప్పారు. వైయస్ జగన్ కృషితో గతేడాది 80 శాతం మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారని గుర్తు చేశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. సభలో రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరినట్లు బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈ రోజు ఉద్యోగుల సమస్యల పై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇస్తే తిరస్కరించారని ఆయన వ్యాఖ్యానించారు.

# విశాఖ స్టేడియానికి వైయస్ఆర్ పేరు తొలగించటం అన్యాయం

## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

తాడేపల్లి :( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



విశాఖ స్టేడియానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పేరు తొలగించటం అన్యాయమని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నిర్వాకంతో బ్రాండ్ ఏపీ అనేది పాతాళంలోకి పడిపోయిందన్నారు. పేర్ల మార్పు మీద చూపే శ్రద్ధ.. రాష్ట్ర అభివృద్ధి మీద లేకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక హెల్త్ యూనివర్సిటీ, వైయస్ఆర్ జిల్లా పేర్లను కూడా మార్చిందని తప్పుపట్టారు. దీనివలన ఏం సాధించారో వారికే తెలియాలని ఫైర్ అయ్యారు. వైయస్ జగన్ తెచ్చిన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయటం తప్ప చంద్రబాబు చేసిందేమీ లేదని ఆక్షేపించారు. వాళ్లు చెప్పే ప్రాజెక్టులు, అభివృద్ధి అంతా కాగితాల మీదే ఉందని ఎద్దేవా చేశారు. ఫలకాల మీద పేరు తొలగించినా జనం గుండెల్లో నుంచి వైయస్ఆర్ పేరును తొలగించలేరని సీదిరి అప్పలరాజు హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా జనసేన నాయకులు బండి మనోహర్..

# పుట్టినరోజు వేడుకలు..

### మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..
### జనసేన పార్టీ రాష్ట్ర నేత గంగారపు రామదాస్ చౌదరి..
### ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు...

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

జనసేన పార్టీ ముఖ్య నాయకులు, చేనేత సంఘం నాయకులు బండి మనోహర్ జన్మదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మదనపల్లి పట్టణం, స్థానిక నీరుగట్టువారిపల్లి లోని మనోహర్ ఇంటి వద్ద జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చేనేత సంఘం నాయకులు, వ్యాపారులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలవేసి, శాలువులతో సన్మానించి, కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా మనోహర్ పుట్టినరోజు సందర్భంగా రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఒకరినొకరు కేక్ తినిపించుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాందాస్ చౌదరి ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనేకమంది నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలుపగా, పలువురు వాట్సాప్, ఫేస్బుక్, సెల్ ఫోన్ ద్వారా మనోహర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. నిత్యం వ్యాపారాలు, సేవా కార్యక్రమాలతో బిజీగా ఉండే మనోహర్ తన పుట్టినరోజు సందర్భంగా సంతోషంగా కుటుంబీకులతో గడిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ భాస్కర్ కుమార్(మహర్షి )జిల్లా జాయింట్ సెక్రెటరీ సనా ఉల్లా, జిల్లా సెక్రెటరీ గజ్జల రెడ్డప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి వరికోల నాగరాజు, పురం నగేష్ పట్టణ ఉపాధ్యక్షులు, మేకల చెరువు అర్జునపట్టణ కార్యదర్శి, రెడ్డి శేఖర్ రెడ్డి రూరల్ కార్యదర్శి, పద్దు పట్టణ ప్రధాన కార్యదర్శి, నాగవేణి, యం. రామ్మోహన్ జనసేన నాయకులు,జనార్ధన్, రామసముద్రం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, బాబు,విశ్వనాధ్ , సంజీవ్, సురేష్, హరి, వెంకటరమణ, రామాంజులు, అశోక్, లక్ష్మీనారాయణ, స్వామి, శివ, గుణశేఖర్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.








## వెలుగు సంస్థలో ఘనంగా
## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..
### సోదరుడు లక్ష్మణ ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..

మదనపల్లి ( **వబ్లిక్ రూల్ ప్రతినిధి)**




మదనపల్లె మండలం,కోళ్ళబైలు పంచాయతీ, అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు స్వచ్ఛంద సేవ సంస్థలో ఆంధ్రప్రదేశ్ రవాణా , యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఆయన సోదరుడు లక్ష్మణ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో అట్టహాసంగా కార్యకర్తలు, అభిమానుల నడుమ నిర్వహించారు . ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ వెలుగు చిన్నారులు,వృద్దులు నడుమ రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , తన సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. పేదలు , అన్నార్తులను ఆదుకోవడం, నిస్సహాయులను , అభాగ్యులను చేర్చుకోవడం ఇలా ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలను చేపడుతున్న వారికీ వారి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు .తరువాత డాక్టర్ పి. ఆర్య శంకర్ మాట్లాడుతూ ఇలా తమ అభినవ నేత రాంప్రసాద్ రెడ్డి , లక్ష్మి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు వెలుగు సంస్థలో జరుపుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు . వెలుగు సంస్థకు మున్ముందు ఏ అవసరమైన తమ వంతు సహాయ సహకారాలను అందిస్తారని హామీ ఇచ్చారు . తదుపరి చిన్నారులు, వృద్దులకు అల్పాహారం అందించి , కేకే కట్ చేసి అందరికి పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో సుమన్ టీవీ సిరివేలు చరణ్ కుమార్ , వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి , సోషల్ వర్కర్ గీత, వార్డెన్ స్వీటీ, సుమన్ టీవీ సిబ్బంది , కార్య కర్తలు , అభిమానులు , వెలుగు సిబ్బంది , చిన్నారులు, వృద్దులు పాల్గొన్నారు.

## 72 కొత్త జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్
## పెళ్ళికానుక 14 లక్షల 40,000 రూపాయలు
## అందజేసిన జ్యోతుల నవీన్

కాకినాడ జిల్లా జగ్గంపేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



జగ్గంపేట నియోజకవర్గం నిరుపేద ఆడబిడ్డ పెళ్లి చేసుకుంటే 20,000 రూపాయలు పెళ్ళికానుక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తానని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. జగ్గంపేట నియోజకవర్గంలో209 ఆడబిడ్డ పెళ్లిళ్లకు41,80,000 ఇప్పటివరకు అందించారు. గత నెల రోజులుగా 72 వివాహాలు జరిపించగా వారందరికీ బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన వధూవరులందరికీ 20 వేల రూపాయలు చొప్పున 14 లక్షల 40,000 అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి ఆడబిడ్డ నా కుటుంబ సభ్యురాలుగా భావించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20,000 పెళ్ళికాను అందిస్తున్నామని ఈ పెళ్లి కానుక అందుకోవడానికి ఒక్కటే అర్హతని మా నియోజకవర్గంలో ఆధార్ కార్డు కలిగి ఉండి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని పెళ్లికి పది రోజుల ముందు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నవీన్ అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండ బాబు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, పాఠం శెట్టి రవి, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాఠం శెట్టి మురళీకృష్ణ, పోత బత్తుల శ్రీను, బో దిరెడ్ల సుబ్బారావు, శి లామంతుల వీరబాబు, పి, వెంకటేశ్వరరావు, కొంద్రు అప్పలరాజు, మండపాక వెంకటేశ్వరరావు, సుంకర సీతారామయ్య, వెన్న వీరబాబు, కాకిలేటి రాయుడు, పొనగంటి బాబ్జి, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వంతో పెద్దిరెడ్డి చీకటి ఒప్పందం ..

### వీరి ఒప్పందం తెలియక బలి అవుతున్న..
### రామకృష్ణ లాంటి నాయకులు, కార్యకర్తలు...
### మృతుడు రామకృష్ణ కుటుంబానికి రూ లక్ష ఆర్థిక సాయం అందజేసిన.
### -బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్.

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**










ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని బీసీవై పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆరోపించారు. పుంగనూరు నియోజక వర్గ చంద్రమాకుల పల్లె పంచాయతీ, కృష్ణాపురానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కాగిత రామకృష్ణ అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వెంకటరమణ చేతిలో అతి దారుణంగా హత్య కాపడ్డ విషయం తెలిసిందే. ఈ సంఘటన ఉమ్మడి జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సృష్టించింది. ఈ హత్యతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతర్మదనంలో పడిపోయారు. ఈ నేపథ్యంలో బుధవారం బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ కృష్ణాపురంలోని కాగితపు రామకృష్ణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ..లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం రామకృష్ణ సమాధికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో పెద్దిరెడ్డి కుటుంబానికి చీకటి ఒప్పందం కుదుర్చుకునే విధంగా అనుమానం కలుగుతున్నట్లు తెలిపారు. వీరి చీకటి ఒప్పందం తెలియక నిజమైన కార్యకర్తలు ఇలా బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన అధికార దర్పంతో చేసిన దోపిడీలు,హత్య రాజకీయాలపై ఆరోపణలు వచ్చిన సాక్షాదారాలు ఉన్న కూటమి ప్రభుత్వం రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల మీద గాని ఇంతవరకు ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని సూటిగా ప్రశ్నించారు. ముఖ్యంగా మదనపల్లె డివిజన్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన తనయుడు అనేక దోపిడీలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గం వర్గాల్లో ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వ విధానాలే అమలు అవుతున్నాయన్నారు. తాను అధికారంలోకి రాగానే పెద్దిరెడ్డి కుటుంబం పై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మించి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కానీ చంద్రబాబు, పెద్దిరెడ్డి చీకటి ఒప్పందం వల్ల రామకృష్ణ అలాంటి వాళ్లు ఎందరో బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ ఒప్పందాలకు స్టాప్ పెట్టి చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు మరిన్ని జరిగే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం కళ్ళు తెరచి పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలు అరాచకాలను అదుపు చేయాలని కోరారు. అలాగే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భారతీయ జనతా పార్టీని
## నియోజకవర్గంలో మరింత బలోపేతం
## చేయాలి

### జగ్గంపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులు
### బిక్కిన విశ్వేశ్వరరావు





కాకినాడ జిల్లా జగ్గంపేట( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం జగ్గంపేట టౌన్ హాల్ ఆవరణలో జరిగింది. జగ్గంపేట నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అధితిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజవర్గం నాలుగు మండలాల్లో బూత్ కమిటీలు నూటికి నూరు శాతం పూర్తి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని మరింత బలోపేతం చేసి అభ్యర్థులు విజయం సాధించేందుకు కృషి చేయాలని గ్రామ, మండల కమిటీలు వేసి పూర్తి చేసుకోవాలని వారు అన్నారు. పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పనిచేయాలని బిజెపి క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టి బలిజి కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, జిల్లా ప్రధాన

# వెలుగు సంస్థలో ఘనంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..

## సోదరుడు లక్ష్మణ ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..

మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మదనపల్లె మండలం,కోళ్ళబైలు పంచాయతీ, అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు స్వచ్ఛంద సేవ సంస్థలో ఆంధ్రప్రదేశ్ రవాణా , యువజన, క్రీడల









శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఆయన సోదరుడు లక్ష్మణ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో అట్టహాసంగా కార్యకర్తలు, అభిమానుల నడుమ నిర్వహించారు . ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ వెలుగు చిన్నారులు,వృద్ధులు నడుమ రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , తన సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. పేదలు , అన్నార్తులను ఆదుకోవడం, నిస్సహాయులను , అభాగ్యులను చేర్చుకోవడం ఇలా ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలను చేపడుతున్న వారికీ వారి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు .తరువాత డాక్టర్ పి. ఆర్య శంకర్ మాట్లాడుతూ ఇలా తమ అభినవ నేత రాంప్రసాద్ రెడ్డి , లక్ష్మి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు వెలుగు సంస్థలో జరుపుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు . వెలుగు సంస్థకు మున్ముందు ఏ అవసరమైన తమ వంతు సహాయ సహకారాలను అందిస్తారని హామీ ఇచ్చారు . తదుపరి చిన్నారులు, వృద్ధులకు అల్పాహారం అందించి , కేకే కట్ చేసి అందరికి పంచిపెట్టారు .ఈ కార్యక్రమంలో సుమన్ టీవీ సిరివేలు చరణ్ కుమార్ , వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి , సోషల్ వర్కర్ గీత, వార్డెన్ స్వీటీ, సుమన్ టీవీ సిబ్బంది , కార్య కర్తలు , అభిమానులు , వెలుగు సిబ్బంది , చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

# హెూం మంత్రిని కలిసిన బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు చందు.

## ఎస్ ఎస్ సి ఎస్ టి సేల్స్ కు డిఎస్పి లను నియమిస్తామని హామీ..

మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

విజయవాడ అసెంబ్లీ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సెల్ ప్రత్యేక పోలీస్ స్టేషనులకు డిఎస్పీలను నియమించాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు రాష్ట్ర హెూం మంత్రి అనితకు విన్నవించారు. హెూం మంత్రి సానుకూలంగా స్పందిస్తూ. ఖచ్చితంగా పూర్తి శాతంగా మళ్లీ డిఎస్పీ లను





ఎస్సీ ఎస్టీ సెల్స్ కు నియమిస్తామని, కాస్త సమయం కావాలని సూచించినట్లు తెలిపారు.పర్యవేక్షణ చేసి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎస్సీ, ఎస్టీ కేసుల పట్ల పోలీసుల వ్యవహారి సైలి పై చర్చించడం జరిగింది.అలాగే గుర్రంకొండ మండలంలో ఎరుకల అలివేల పై జరిగిన దాడి సంఘటన కూడా వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయాన్ని పరిశీలించామని అధికారులకు సూచించింది. ఈ నేపద్యంలో శ్రీ చందు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అలసత్యం వహిస్తే ఖచ్చితంగా ఉద్యమ రూపం తీసుకుంటామని తెలియజేశారు. ఈనెల 24న విజయవాడలో నిర్వహించాల్సిన ధర్నా కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్పందన తరువాత తదుపరి తేదీని తెలియ చేస్తారని తెలిపారు..హెూం మంత్రిని కలిసిన వారిలో మావిళ్ళ వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్యజిల్లా అభివృద్ధి రథసారథి మంత్రి మండిపల్లి..

## టిడిపి నాయకులు నాగూర్ వలి కితాబు..

## మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, లక్ష్మి ప్రసాద్ రెడ్డి సోదరులకు..

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షో ఆప్ శీనా..

మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాను రాష్ట్ర రోడ్డు రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) కితాబునిచ్చారు.బుధవారం మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి,ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకులు,కార్యకర్తలు సమక్షంలో ఘనంగా



జరిగాయి.ఇందులో భాగంగా షో ఆప్ శీనా మండపల్లి సోదరులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందంటే అది మండిపల్లె కుటుంబం గొప్పతనమన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో అయనకు మంచి సాన్నిహిత్యం ఉందని గుర్తుచేశారు.రాయచోటి నియోజకవర్గమే కాకుండా,జిల్లా ప్రజలతో మండిపల్లి కుటుంబానిది విడదీయరాని అనుబంధమన్నారు.అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల శ్రేయస్సు కోసం మంత్రి మండిపల్లి నిరంతరం పరితపిస్తుంటారని కొనియాడారు.మంత్రిగా సమర్థవంతంగా పనిచేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ దృష్టిని ఆకర్షించారన్నారు.రామాయణంలో రాముడికి లక్ష్మణుడు సహాయ,సహకారాలు అందించాడని,అదే తరహాలోనే మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాజకీయాల్లో అండగా నిలుస్తున్నాడని వివరించారు.ఆ భగవంతుడు ఆశీస్సులతో మండిపల్లి సోదరులు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన.

## జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ముత్ర దామోదర్ రెడ్డి..



## ఎమ్మెల్యేకు ఘన సన్మానం..

మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఉమ్మడి చిత్తూరు జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్( టి ఏ సి ) గా ముత్ర దామోదర్ రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం తమ ప్రియతమ నాయకులు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిని టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ ముత్ర దామోదర్ రెడ్డి శాలవతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ద్వారా తనకు ఈ పదవి వచ్చేలా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ కృషి చేశారన్నారు. తాను ఎప్పుడూ పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ఫిరోజ్ ఖాన్, దండాల రవి చంద్రారెడ్డి,మధు సుదన్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం అమలులో లేదంటూ వినూత్న నిరసన

### తిరుపతి వైస్సార్సీపీ ఇన్చార్జి భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో

తిరుపతి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బస్సు విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన పథకం పై వినూత్న నిరసన తిరుపతి ఆర్టీసీ బస్ స్టాండ్ నుంచి పీలేరు పల్లె వెలుగు బస్సు ఎక్కిన మహిళలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ హామీ ఇచ్చిన చంద్రబాబు వీడియో ను ప్రదర్శించిన మహిళలు టికెట్ అడిగితే నా పేరు చెప్పండి సిఎం చంద్రబాబు వీడియో ను చూపించిన మహిళలు, మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఇన్చార్జి భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో వినూత్న నిరసన ఉచిత బస్సు ప్రయాణం





అమలులో లేదంటూ స్పష్టం చేసిన కండక్టర్.కండక్టర్ అలిపిరి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు , ఆర్టీసీ బస్సును తిరుపతి ఎస్వీ యునివర్సిటీ పోలీస్ స్టేషన్ కు తరలింపు తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భూమన అభినయ్ రెడ్డి,మేయర్ శిరీష, టౌన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీత యాదవ్, మహిళా విభాగం నాయకురాలు ను అదుపులోకి తీసుకున్న పోలీసులు..

# అంకి శెట్టిపల్లి మాజీ ఉపసర్పంచ్ సూరి అనారోగ్యంతో మృతి..

## వైసిపి యూత్ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డికి.. సూరి ప్రధాన అనుచరుడు..



మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మదనపల్లి రూరల్ మండలం, అంకిశెట్టిపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సూరి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. సూరీకు మదనపల్లి రూరల్ మండలం, మదనపల్లి పట్టణంలో మంచి అనుచర వర్గం ఉంది. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి నాయకునిగా కొనసాగుతున్నాడు. వైసిపి తరపున పోటీ చేసిన అభ్యర్థుల కోసం ప్రతి ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేశారు. సూరి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువజన అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డికి ప్రధాన అంచుడిగా కొనసాగారు. అంకిశెట్టిపల్లి సర్పంచ్ శరత్ రెడ్డికి ఆత్మీయుడుగా పనిచేశారు. సూరి మృతి పట్ల రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ బి. నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుజనా బాలకృష్ణ రెడ్డి, అంకిశెట్టిపల్లి గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# భవిత కేంద్రంలో బొలిశెట్టి రాజేష్ జన్మదిన వేడుకలు

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తాడేపల్లిగూడెం భవిత దివ్యంగుల శిక్షణ కేంద్రంలో సుబ్బారావు పేట ఐదో వార్డ్ ఇంచార్జ్ యర్జాడ కుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు, పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి సెంటర్ పిల్లలకు, బొలిశెట్టి రాజేష్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బిరియాని ప్యాకెట్స్ అందజేసి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వత్తనపల్లి కాశి మాట్లాడుతూ జన్మదిన వేడుకలు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం ,ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సభ్యులు. గుండుమొగుల అయ్యప్ప, యర్ర శ్రీను, ఆరో వార్డు ఇన్చార్జి, అల్లం బాల, తిరుపతి



రాజా, దొడ్డి ప్రసాదు, గొల్ల గాని రాజా, పండ్లు సుబ్బారావు,పాఠశాల ఉపాధ్యాయిని, కే కుమారి, అంగన్వాడి టీచర్, సత్యవతి, రత్నకుమారి, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు చంద్రకుమారి, బాల ఈశ్వరయ్య, నాగలక్ష్మి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ పథకాలన్ని అమలు చేస్తాం. బడేటి చంటి

ఏలూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఎన్ని ఆర్థిక ఇబ్బందులెదురైనా సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. మరోపక్క ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా సత్వర చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బుధవారం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,,, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా రూపుదిద్దుకున్న సూపర్‌సిక్స్ మేనిఫెస్టోలోని హామీలన్నింటినీ సమర్థవంతంగా నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వాధినేతలు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని స్పష్టంచేశారు. అందుకు అవసరమైన ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్న ఎమ్మెల్యే చంటి,,, అన్నిరంగాల్లో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింపచేయడమే లక్ష్యంగా కృషిచేస్తున్నామన్నారు. అలాగే దశలవారీగా ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిరంజీవి, త్రిపర్ణ రాజేష్, బొద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిత్యయంతో ఉంది : మంత్రి నారా లోకేష్

హనుమాన్ జంక్షన్ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)







రాష్ట్రంలో వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్యపరంగా వేగవంతంగా పని పనిచేస్తోందని (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ద్వారక తిరుమలరావు, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ లే ల్యాండ్ కంపెనీ ప్రతినిధులతో కలిసి బాపులపాడు మండలం మల్లవల్లిలోని అశోక్ లేల్యాండ్ నూతన బస్సు ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించారు. తొలుత మంత్రి అశోక్ లేల్యాండ్ యూనిట్ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద నుంచి కంపెనీ తయారు చేసిన నూతన విద్యుత్ (డబల్ డెకర్) బస్సులో ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆయన మొక్కను నాటిన అనంతరం రిబ్బన్ కత్తిరించి ప్లాంటును ప్రారంభోత్సవం చేశారు. ప్లాంట్ లోపల అశోక్ లేల్యాండ్ కంపెనీ చరిత్రను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. అనంతరం కంపెనీ తయారు చేసిన వివిధ రకాల విద్యుత్ వాహనాలలో లోపలికి ప్రవేశించి ఆసక్తిగా పరిశీలించారు. పిమ్మట మంత్రి జెండా ఊపి కంపెనీ నూతన విద్యుత్ బస్సులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 90 రోజుల్లో అశోక్ లేలాండ్ ఉత్పత్తిని ప్రారంభించినందుకు సంస్థ యాజమాన్యాన్ని అభినందిస్తున్నామన్నారు.

2023 ఆగస్టు 24వ తేదీన తాను ఎన్నికల పాదయాత్రలో ఇక్కడికి వచ్చినప్పుడు మరల అశోక్ లేలాండ్ ఉత్పత్తి యూనిట్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చానన్నారు. ప్రస్తుతం ప్రారంభ కార్యక్రమంలో పాలుపంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

2019–24 మధ్య కాలంలో పరిశ్రమలు నెలకొల్పుటకు చాలా ఇబ్బందుల ఎదురయ్యాయన్నారు. పవర్ పర్చేస్ అగ్రిమెంట్లు రద్దు అయ్యాయన్నారు. దీంతో పారిశ్రామిక రంగంలో ఒక అభద్రతాభావం ఏర్పడిందన్నారు. పారిశ్రామికవేత్తలు ముఖ్యంగా అశోక్ లేలాండ్ అమర్ రాజా వంటి ప్రముఖ కంపెనీలు తమ పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టాలా వద్దా పునరాలోచనలో పడ్డాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఒకదానికొకటి అనుసంధానమై వెళ్లాల్సి ఉందని ప్రజలందరూ కోరుకున్నారన్నారు.

2018లో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అశోక్ లేలాండ్ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని చేశారన్నారు. రాష్ట్రంలో వ్యాపారం పున ప్రారంభించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆ దిశగా దృష్టి సారించి మరల అశోక్ లేలాండ్ వంటి సంస్థలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు ఆ ప్రకారంగా రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అశోక్ లేలాండ్ యాజమాన్యానికి చెప్పడం జరిగిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారిని కోరామన్నారు. మొత్తం 75 ఎకరాల్లో మొదటి దశలో 45 ఎకరాలు అభివృద్ధి పరిచారన్నారు. సంవత్సరానికి 2400 బస్సులు తయారీ సామర్థ్యంతో ఈ ప్లాంట్ మొదలైందని భవిష్యత్తులో 4 వేల బస్సులు తయారయ్యే దిశగా ముందడుగు వేయనుందన్నారు. ఈ కంపెనీలో రాష్ట్రంలోని యువతి యువకులే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా కార్మికులు పనిచేస్తున్నారని, ముఖ్యంగా మొదటి దశలో రాష్ట్రంలోని 600 మందికి ఉపాధి అవకాశాలు లభించడం గొప్ప విషయం అన్నారు. రెండవ దశలో ఏపీఎస్ఆర్టీసీ సహకారంతో మరింత పురోభివృద్ధి సాధించి మరో రెండువేల ఉద్యోగాలు లభించనున్నాయన్నారు దీంతో నిరుద్యోగుల కుటుంబాలు పేదరికం నుండి బయటపడేందుకు వీలుందన్నారు. అశోక్ లేలాండ్ ప్రైమరీ ఉద్యోగాలతో పాటు సెకండరీ ఉద్యోగాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్లాంట్లు లో కటింగ్ ఎడ్జ్ బస్సుల నిర్మాణమే కాకుండా విద్యుత్ బస్సులు కూడా తయారు కావడం శుభ పరిణామన్నారు. అశోక్ లేలాండ్ కంపెనీ ప్రధానమంత్రి ఆత్మ నిర్భర్ భారత్ దార్శనికతలో భాగం అన్నారు. ప్రజలందరూ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎదురుచూస్తున్నారన్నారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రతిష్ఠాత్మక అశోక్ లే ల్యాండ్ సంస్థ ఉత్పత్తి ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఇలాంటి పరిశ్రమలు తెచ్చే ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. నాడు శంకుస్థాపన చేసినపుడు ఏపీకి తలమానికంగా నిలుస్తుందని భావించామని, అతి తక్కువ కాలంలోనే ప్రారంభానికి సిద్ధమైనప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యానికి గురై ఉత్పత్తి చేయలేకపోయిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల కోసం, యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం ఎంతో శ్రమిస్తున్నారని, అధికారంలోకి రాగానే ప్రధానిని తీసుకొచ్చి 2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారని అన్నారు. అదే బాటలో మంత్రి లోకేష్ జూమ్ కాల్ లో మాట్లాడి విశాఖలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను తీసుకొచ్చిన సందర్భాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అశోక్ లేలాండ్ ఉత్పత్తులు దేశ విదేశాలకు తరలించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని, జల రవాణాను ప్రోత్సహిస్తూ పారిశ్రామిక రంగానికి చేయుతనిచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆటో మొబైల్ రంగంలో అశోక్ లే ల్యాండ్ రికార్డులు సృష్టిస్తుందని, రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికంగా నిలుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆశా భావం వ్యక్తం చేశారు.

స్థానిక శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ 2023లో మల్లవల్లి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం నిలిచిపోయిన అశోక్ లే ల్యాండ్ యూనిట్ ను తిరిగి నేడు ప్రారంభించి తన మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉందని, ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్ర కృషి చేస్తున్నారన్నారు. గన్నవరం నియోజకవర్గంలో 15 వేల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, ఆ దిశగా ఇప్పటికే జాబ్ మేళాలు నిర్వహిస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో ఉద్యోగకల్పనలో కీలకమైన మల్లవల్లి పారిశ్రామికవాడను మరింత అభివృద్ధి చేస్తామని, పరిశ్రమల ఏర్పాటుతో రాబోయే రోజుల్లో మల్లవల్లి దేశంలో మేటిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమంలో హిందూజా గ్రూప్ చైర్మన్ అశోక్ పి హిందూజా, అశోక్ లే ల్యాండ్ చైర్మన్ ధీరజ్ హిందూజా, ఎండి సీఈవో షేను అగర్వాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ ఎండి ఎం.అభిషిక్త్ కిషోర్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ సీతారామ్, గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం, అశోక్ లే ల్యాండ్ కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వి.వి. గిరి కళాశాలలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్

ఆకివీడు( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మార్చి 22 నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆకివీడు వి.వి.గిరి కళాశాలలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ జరుగుతుందని స్థానిక యువతి యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో ఆకివీడు మండలం దుంపగడప గ్రామం లోని వివి గిరి గవర్నమెంట్ కళాశాల నందు ఈనెల 22వ తేదీన మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించబడుతుందని. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి లోకమాన్ తెలిపారు. బుధవారం వివి గిరి కళాశాల నందు నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 నుండి 30 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. నైపుణ్యం అనే గవర్నమెంట్ యాప్ ద్వారా ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని. ఇది మెగా జాబు మేలాగా మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వి.వి గిరి కళాశాల ప్రిన్సిపల్ కె .సుజాత, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రతాప్ కుమార్ లు మాట్లాడుతూ పదో తరగతి నుండి పీజీ చేసిన వారికి కూడా ఈనెల 22వ తేదీన మెగా జాబ్ మేళాలో అవకాశాలు ఉన్నాయని. కేవలం ఉండి నియోజకవర్గమే కాకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి అయినా వచ్చి ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని తెలిపారు. ఈ ఒక్క అవకాశాన్ని వివి గిరి కళాశాలలో కల్పిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జ్యోతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ నందు క్యాపింగ్ సెర్మని మహోత్సవం

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



జ్యోతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ నందు క్యాంపింగ్ సెర్మని మహోత్సవం సంస్థ అధినేత డి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా హాస్పిటల్ ఆర్ఎంవో సాంబశివరావు అతిధులుగా ఏరియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కీర్తి మేడం, డాక్టర్ నవీన్,డాక్టర్ అశ్విన మీరజ్, డాక్టర్ రూపస్, డాక్టర్ విద్య మేడం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వన్యశ్రీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాధవరం వైద్యాధికారిణి డాక్టర్ సింధు, ఎస్ ఎం స్కూల్ ఇంచార్జ్ జీవి చంద్రశేఖర్. ఏరియా హాస్పిటల్ నర్సింగ్ సూపర్డెంట్ భాగ్యం, హెడ్ నర్స్ వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాప్స్ బహుకరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథులు మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి యొక్క విలువలు, ప్రాథమిక వైద్యంలో అందించవలసిన సేవలు,రోగిపై ఆత్మీయతతో కూడిన సేవలు అందించాలని కోరారు.నర్సింగ్ ఇన్స్టిట్యూట్ ట్యూటర్స్ ఆశ, సువర్ణ మేడంలు కార్యక్రమంలో సహకరించారు.

# బొలిశెట్టి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా మెడికల్ క్యాంపు

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు లోటస్ విద్యాసంస్థల అధినేత బొలిశెట్టి రాజేష్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని వీకర్స్ కాలనీ నాన్న కళ్యాణ మండపం వద్ద మెగా మెడికల్ క్యాంపు బుధవారం ఉదయం నిర్వహించారు తాడేపల్లిగూడెం చైతన్య ఎమర్జెన్సీ హాస్పటల్ వ్యవస్థాపకులు కే సోమేశ్వరరావు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి రెండు వందల మందికి వైద్య సేవలు అందించారు. చైతన్య ఎమర్జెన్సీ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ నిశ్చల్, బి దివ్యశ్రీ , ఎల్ వర్ధన్ , ఏ నరేంద్ర కుమార్ తదితర వైద్యులు వైద్య సేవలు అందించారు. నీలపాల దినేష్ యాదవ్ , లోవరాజు జన సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రక్త పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు

# మైనర్ బాలిక గ్యాంగ్ రేప్ మిస్టరీని ఛేదించిన ఆత్కూరు పోలీసులు

గన్నవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం గన్నవరం మండలం వీరపనేని గూడెంలో ఈనెల 9వ తేదీన స్నేహితురాలి ఇంటి నుండి రాత్రి సమయంలో బయటకు వచ్చి మిస్సయిన మైనర్ బాలిక కొంతమంది యువకులు రాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికను అపహరించి వీరపనేని గూడెం శివారు ప్రాంతంలో 3 రోజులు మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ కు పాల్పడిన వైనం 3 వ రోజు గన్నవరం మండలం కేసరపల్లి శివారు ప్రాంతంలో మైనర్ బాలికను, యువకులు తన స్నేహితుని వద్దకు తీసుకువెళ్లి మళ్లీ గ్యాంగ్ రేప్ కు పాల్పడిన వైనం నాలుగు రోజుల తర్వాత మైనర్ బాలికను ఒక ఆటో ఎక్కించి విజయవాడలో దింపమని పంపివేసిన యువకులు, ఆటో డ్రైవర్ సహాయంతో విజయవాడ పోలీసులను ఆశ్రయించిన మైనర్ బాలిక విజయవాడ నుండి ఉంగుటూరు మండలం ఆత్కూరు పోలీస్ స్టేషన్కు కేసును మళ్లించి, సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసును చేదించిన పోలీసులు మొత్తం 8మంది యువకులు మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వైనం, వీరిలో 10వ తరగతి చదివే విద్యార్థి కూడా కలిసి మైనర్ బాలికను అత్యాచారం చేసిన వైనం మైనర్ బాలికను గ్యాంగ్ రేప్ చేసిన వారిలో ఉన్న 10వ తరగతి విద్యార్థి ఈరోజు కూడా పరీక్ష వ్రాసిన వైనం. మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ పాల్పడిన వారిని సీసీ ఫుటేజ్ లు ఆధారంగా అదుపులోకి తీసుకుని వివరాలు సేకరిస్తున్న పోలీసులు......

# వీఆర్వోలు పై అదనపు పని భారం తగ్గించాలి

## కస్టర్ విధానాన్ని రద్దు చేయండి

## వీఆర్వో సంఘ నాయకుల వినతి

ఉండి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



గ్రామ రెవిన్యూ అధికారులపై పని భారం తగ్గించాలని, కస్టర్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని గ్రామా రెవిన్యూ అధికారుల సంఘ నాయకులు బుధవారం ఉండి తాహసిల్దారు కె. నాగార్జునకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ రెవిన్యూ అధికారి సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ అధికారుల సంఘం నాయకుల పిలుపుమేరకు గ్రామ సచివాలయంలో కస్టర్ విధానం తీసుకొచ్చి వీఆర్వోల కుదింపు చర్యలు అమలు చేయడం వల్ల వీఆర్వోలుకు పెను భారం పడుతుందని వీఆర్వోలుపై పని ఒత్తిడి తీవ్రంగా పెరుగుతుందని వారన్నారు. ఇప్పటికే వీఆర్వోలపై అదనపు పని భారం పడి తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్వోలు పై పని భారం తగ్గించాలని కస్టర్ విధానాన్ని వెంటనే రద్దుచేసి ప్రతి గ్రామానికి ఒక వీఆర్వో చెప్పిన నియమించాలని రెండు మూడు గ్రామాలకు ఒక వీఆర్ఓ ఉండడం వలన పని ఒత్తిడి ఎక్కువ అవుతుందని తద్వారా ప్రజలకు సమయానికి సేవలు అందించడంలో ఆలస్యం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాత పద్ధతిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. డి.డి. ఓ .గా మండల తాహసిల్దార్ని కొనసాగించాలని వారన్నారు. అనంతరం తాహసిల్దార్ కె .నాగార్జున మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి పై అధికారులకు నివేదించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు ఎస్ చిన్నారావు, అప్పాజీ, ఎస్ దాసు, బి శ్రీనివాస్, ఎస్ శ్రీనివాసు, బాబి, గొల్ల, మేరీ, విజయలక్ష్మి, ఎం శ్రీనివాసు, గణపతి ,శ్రీనివాసు తదితరులు వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఐ ఈఈఈ ఓ విజ్ఞాన గని

తాడేపల్లిగూడెం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



.ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐ ఈఈఈ) ఓ విజ్ఞాన గని అని, అందులోని జ్ఞానాన్ని ఎవరైతే సద్వినియోగం చేసుకుంటారో వారు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పూర్వ జనరల్ మేనేజర్ డాక్టర్ కప్పగంటు రామకృష్ణ తెలిపారు. నిట్ లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం,డిఎస్ఐఆర్– సిఆర్టిడిహెచ్,ఐ ఈఈఈ నిట్ స్టూడెంట్స్ బ్రాంచ్, ఐ ఈఈఈ పిఈఎస్, పిఈఎల్ఎస్ ఆధ్వర్యంలో జాయింట్ చాప్టర్ వైజాగ్ బే విభాగం సహకారంతో స్మార్ట్ గ్రిడ్ లో అధునాతన సాంకేతికతలు, భవిష్యత్తు అవకాశాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఐ ఈఈఈ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. స్మార్ట్ ఎలక్ట్రికల్ గ్రిడ్ లో ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకునే నైపుణ్యాలను విద్యార్థులు మెరుగుపరుచుకోవాలని వివరించారు. నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి రమేష్ మాట్లాడుటూ ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహనను పెంచుకోవటంతోపాటు సాంకేతికతపై పట్టు సాధించాలన్నారు. ఐ ఈఈఈలో సభ్యత్వం తీసుకోవటం ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయన్నారు. ఈ సంస్థలో అనుభవజ్ఞులైన ఆచార్యులు, నిపుణులైన ఇంజనీర్లు,శాస్త్రవేత్తలు సభ్యులుగా ఉన్నారని, ఎవరికి ఏ సమాచారం కావాలన్న వారు అందజేస్తారని వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం రామకృష్ణను ఆచార్యులు ఘనంగా సత్కరించారు. ప్రయోగశాలలను తిలకించారు. ఈకార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ వీరా కుమారి, డాక్టర్ మధు, డాక్టర్ దిలీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# సరుకుల పంపిణీలో అవకతవకలు ఉపేక్షించేది లేదు





భీమవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

నిత్యవసర సరుకులు పంపిణీలో అవకతవకులు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఉ పేక్షించేది లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల అధికారులు, ఎండియు, రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్స్, సెక్రటరీలు, గ్యాస్ డీలర్ల ప్రతినిధులతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సమావేశమై నిత్యవసర సరుకులు పంపిణీ, దీపం–2 గ్యాస్ సిలిండర్ల సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన, ఖచ్చితమైన కొలతలతో నిత్యవసర సరుకులు పంపిణీ జరగాలనే ధ్యేయంతో పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దీనిలో భాగంగా ఐవిఆర్ఎస్ ద్వారా అమరావతి నుండి నిత్యవసర సరుకులు పంపిణీ పై ప్రజలు వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను సమీకరిస్తుందని, అలాగే దీపం పథకం గ్యాస్ సిలిండర్ల సరఫరా పై కూడా అభిప్రాయాలను తెలుసుకుంటుందన్నారు. జిల్లాలో నిత్యవసర సరుకులు పంపిణీ పై ప్రజల నుండి సేకరించిన సర్వే ప్రకారం కొంత అసంతృప్తి ఉన్నట్లు తేలిందన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు డీలర్లు, ఎండియు ఆపరేటర్లు వినియోగదారుల నుండి అదనపు రుసుము వసూలు చేసిన, కొలతలలో తేడా చేసిన శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డీలర్ షాపులు, ఎండియు వాహనదారులు ఏ తేదీన సరుకులు అందజేస్తారో కార్డుదారులకు ముందుగా సమాచారాన్ని తెలిపాలని అన్నారు. జిల్లాలో కొంతమంది అదనపు రుసుము వసూలు చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై విచారణ చేసి వాస్తవం అయితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటి వద్ద నిత్యవసర సరుకులు అందించాలని సూచించారు. పేదలకు అందిస్తున్న పథకాలను సక్రమంగా అందజేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో డిఎస్ఓ ఎన్.సరోజ, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, జిల్లాలోని సివిల్ సప్లైస్ డిటిలు, సిఎస్ ఆర్ఐలు, రేషన్ డీలర్లు, ఎండియుల ప్రెసిడెంట్, సెక్రటరీలు, గ్యాస్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన కాకాని బాబు జన్మదిన వేడుకలు

హనుమాన్ జంక్షన్ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



హనుమాన్ జంక్షన్ ప్రముఖులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కుమారుడు వర్ధమాన సినీ నటుడు కాకాని ధర్మ మహేష్, సతీమణి బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ ఆధ్వర్యంలో అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేశారు. అనంతరం ఉదయం అభిమానులు, జర్నలిస్టులు సమక్షంలో కేక్ కట్ చేశారు, పూల మాలలతో, బొకేలతో, శాలువాలతో కాకాని బాబును సన్మానించారు, అనంతరం హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి, ఆదిత్య లోని దివ్యాంగులకు విందు భోజనం కోసం 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, అనంతరం ప్రజ్వల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శక్తి సదన్ లో నిర్భగ్నులైన మహిళల భోజనం ఎర్పాటు కోసం మరో 10,000 రూపాయలు నిర్వాహకులకు అందించారు, ఈ కార్యక్రమాల్లో ఫిల్మ్ స్టార్ కాకాని ధర్మ మహేష్, కాకాని అరుణ, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, ఇంటి దేవసహాయం, రొంపల్లి అచ్యుత్ రావు, అక్కినేని శ్రీనివాస ఫణి%శీ%ద్ర, గంధం రామారావు, కోటా సురేష్, సూర్యా ఎడిటర్ కన్నిగంటి సజ్జనరావు తదితరులు పాల్గొన్నారు, మహాత్మా గాంధీ నగర్ వాసులు, హనుమాన్ నగర్ వాసులు ఆశాజ్యోతి లో కాకాని బాబు చేత కేక్ కటింగ్ చేయించారు, ఈ కార్యక్రమాల్లో షేక్ రఫి, అబ్దుల్ భారీ, తాడిశెట్టి శ్రీను, మరీదు మాధవీలత, వెంకటస్వామి, ఆదిత్య ప్రిన్సిపాల్ ఆకుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు,

# భజన పోటీలలో ప్రథమ బహుమతి అందుకున్న శ్రీరామ భక్త భజన సమాజం

రాజానగరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



తూర్పుగోదావరి జిల్లా రాజనగరం మండలం నరేంద్రపురం గ్రామంలో శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి 49వ కళ్యాణి మహొత్సవ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు 5 రోజులు భజన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల నుండి భజన సమాజలు పాల్గొన్నాయి న్యాయ నిర్ణయతులుగా పెద్దాపురం నీలం శ్రీనివాస్ ఆధ్వరంలో పాలచర్ల గ్రామం నుండి శ్రీ రామ భక్త భజన సమాజం ప్రథమ బహుమతి పెద్దలచే అందుకున్నారు. శ్రీరామ భక్త భజన సమాజం సభ్యులు మాట్లాడుతూ మా సభ్యులు పోటీ తత్వం గా కాకుండా భక్తిని చాటుకుంటూ ముందుకు వెళు న్నామని అదే మాకు శ్రీరామరక్ష అని సభ్యులు తెలియజేశారు.

# మండల కేంద్రంలో ఘనంగా సిపిఐ ఎంఎల్ పలివెల వీరబాబు జన్మదిన వేడుకలు

సీతానగరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



సీతానగరం సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు జన్మదిన వేడుకలను మండల కేంద్రం జిల్లా కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పలివెల కుటుంబ సభ్యులు భారీ కేక్ ను కట్ చేసి ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి సిపిఐ ఎంఎల్ పార్టీ అభిమానులు పలుచోట్ల కేక్ లను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం నందు పలివెల అభిమానులు ఈ వేడుకల్లో ముందుగుండు సామాన్లతో అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని పలివెల నిర్వహించారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని మండలంలో ఎవరికి ఏ చిన్న ఆపద వచ్చినా తమ వంతు సహాయంగా సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున పేద ప్రజలకు అండగా నిలబడుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ సిపిఐ ఎంఎల్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి,సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు,యువత పాల్గొన్నారు.

# ఆకాశం హాస్పిటల్ జనసేన నాయకులు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

తాడేపల్లిగూడెం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



తాడేపల్లిగూడెం రూరల్ మండలం కడియద్ద గ్రామంలో బుధవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆకాశం హాస్పిటల్స్, జనసేన నాయకులు నీలపాల దినేష్ సంయుక్త ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేశారు. ఆకాశం గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ హేమాలిని, గుండె వైద్య నిపుణులు డాక్టర్ యు. గౌరీ శంకర్ రెడ్డి, డాక్టర్ టీ.పీ.ఎస్.ప్రసాద్, క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కే. సునీల్ వైద్య సేవలు అందించారు. గ్రామానికి చెందిన కూటమి పార్టీల నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన సహాయ సహకారాలు అందించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కింద ఖర్జూరం, రొట్టెలు ప్యాకెట్లు వారు పంపిణీ చేశారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.